విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 1, సెప్టెంబర్ 2023

ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని కె.వి సుబ్బారెడ్డి డిగ్రీ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. గురువారం కళాశాల వైస్ ప్రిన్సిపల్ భూమా శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. పట్టణ ఎస్సై వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బైకులకు రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. హెల్మెట్ ధరించాలన్నారు. అతివేగం ప్రమాదకరమన్నారు. రోడ్డుపై ప్రయాణించే సమయంలో రహదారి సూచనలు తప్పక పాటించాలన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదన్నారు. ఈకార్యక్రమంలో రవిశంకర్, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

రైతుల రాష్ట్రస్థాయి సదస్సును జయప్రదం చేయండి

విశాలాంధ్ర - నంద్యాల : దేశాన్ని రక్షించండి..రాష్ట్రాన్ని కాపాడండి అంటూ సీపీఐ చేపట్టిన బస్సుయాత్రలో భాగంగా చేపట్టిన రైతుల రాష్ట్రస్థాయి సదస్సును జయప్రదం చేయండని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు పిలుపునిచ్చారు. గురువారం నంద్యాల జిల్లా సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్, పట్టణ కార్యదర్శి ప్రసాద్, సహాయ కార్యదర్శి సోమన్న, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాసులు, ఏఐవైఎఫ్ రాష్ట్రకార్యదర్శి నాగరాముడు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా రంగనాయుడు మాట్లాడుతూ ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి గ్రామానికి త్రాగునీటి సాధనకై సీపీఐ ఆధ్వర్యంలో ఆగస్టు 17న విశాఖ ఉక్కు నగరం నుండి ప్రారంభమై నేడు నంద్యాల కు చేరుకుంటుందని, ఉదయం 10 గంటలకు నంద్యాల పట్టణం నూనెపల్లె నుండి భారీగా మోటార్ సైకిళ్ల తో ర్యాలీగా బయలుదేరి పద్మావతి నగర్ సర్కిల్ నుండి ర్యాలీగా మున్సిపల్ టౌన్ హాల్‌కు చేరుకుంటుందన్నారు. రాష్ట్ర సదస్సుకు అఖిలపక్షపార్టీల నాయకులు హాజరవుతారని రైతులు, ప్రజలు విరివిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సదస్సుకు ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కె.రామకృష్ణ, టిడిపి పోలిట్ బ్యూరో మెంబర్, మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే ఎంఎ గఫూర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్. తులసిరెడ్డి, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథ రామిరెడ్డి, ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి. రామచంద్రయ్య, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు జి. ఓబులేసు, డి జగదీష్, ప్రజాసంఘాల రాష్ట్ర నేతలు హాజరుకానున్నారని, జిల్లాలోని రైతాంగం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి రంగనాయుడు పిలుపునిచ్చారు.

వార్డుల్లోని సమస్యలు పరిష్కరించండి
కౌన్సిల్‌లో సభ్యుల ఆవేదనలు

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల మునిసిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్ పర్సన్ షేక్ మాబున్నిసా అధ్యక్షతన జరిగింది. గురువారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లు తమ వార్డు సమస్యలను పరిష్కరించాలని కోరారు. మాజీ కౌన్సిలర్ తెలుగు చంద్రమోహన్ మృతికి కౌన్సిల్ సభ్యులు రెండు నిముషాల పాటు సంతాపం తెలిపారు. అనంతరం అజెండాలోని అంశాలను ఇంఛార్జి ఆర్ఐ వెంకటకృష్ణ చదివి వినిపించారు. వాటిని కౌన్సిలర్లు ఆమోదం తెలిపారు. అజెండాలోని అంశాలు ఆమోదం పొందిన తర్వాత కొంత మంది కౌన్సిలర్లు తమ సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. ఇండిపెండెంట్ కౌన్సిలర్ ఖండే శ్యాంసుంధర్ లాల్ మాట్లాడుతూ ఎన్టీఆర్ కాంప్లెక్స్ లో మున్సిపాల్టీకి సంబంధించిన షాపులు ఘోరంగా ఉన్నాయని, వాటిని తనిఖీ చేసి, శుభ్రంగా ఉంచాలని చైర్ పర్సన్ మాబున్నిసాకు విజ్ఞప్తి చేశారు. 27 వార్డు కౌన్సిలర్ బైనాబీ మాట్లాడుతూ మా వార్డులో శానిటేషన్ ఘోరంగా విఫలమైందని, ఫోటోలను సభలో ప్రదర్శించారు. ఈ విషయంపై చైర్ పర్సన్ మాబున్నిసా మాట్లాడుతూ అన్ని వార్డుల్లో పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఏ వార్డులో ఎంత మేరకు అభివృద్ధి పనులు చేశారో వివరాలు అడిగారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ల నాగినిరెడ్డి, దేశం సులోచనతో పాటు వైస్ చైర్మన్ గంగిసెట్టి శ్రీధర్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాస్, అధికారులు పాల్గొన్నారు.

పట్టుబడ్డ దొంగలు - పోలీసులకు రివార్డులు

విశాలాంధ్ర - శిరివెళ్ళ : మండల పరిధిలోని వెంకటాపురం, శిరివెళ్ల, సర్వనరసింహస్వామి ఆలయం తదితర ప్రాంతాలలో దొంగతనాలకు పాల్పడిన అంతర్రాష్ట్ర దొంగల ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకొని నంద్యాల ఎస్పీ రఘువీర్ రెడ్డి, ఆళ్లగడ్డ డిఎస్పి వేంకటరామయ్య ఎదుట హాజరు పరిచారు. దొంగల నుండి చోరీ సొత్తును, నిందితులను విలేకరుల ముందు పోలీస్ ఉన్నతాధికారులు వివ రించారు.అనంతరం నిందితులను న్యాయస్థానం ఎదుట హాజరు పరచగా వారినీ రిమాండ్ కు ఆదేశించి నట్లు పేర్కొన్నారు. అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి పలు సెక్షన్ల కింద కేసులను చేదించి, 65 కేసుల లో ముద్దాయిగా ఉన్న ఎరుకలి నల్లబోతుల నాగప్ప మరియు మని అనే నిందితుల ఆచూకీ కనుగొని అరెస్టు చేసి చోరీ సొత్తును సైతం స్వాధీనం చేసుకొని జిల్లా ఉన్నతాధికారుల ఎదుట హాజరుపరిచారు, శిరివెళ్ళ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రబాబు నాయుడు, సబ్‌ఇన్స్పెక్టర్ సురేష్ వారి సిబ్బంది రివార్డులతో పాటు శాఖాపరమైన అభినందనలు అందుకున్నారు.గుడి బడి విద్యా వ్యాపార వాణిజ్య కేంద్రాలలో నైట్ వాచ్మెన్ నియామకం ఉండాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అత్యవసరమైన పరిస్థితులలో పోలీసుల సహాయం కొరకు 100 కు డయల్ చేయాలని ఈ సందర్భంగా పోలీస్ అధికారులు సూచించారు.

కేసీ రైతులకు పంటనష్ట పరిహారం అందించాలి

విశాలాంధ్ర -జూపాడుబంగ్లా : జిల్లా సాగునీటి వనరుల కేంద్రంగా ఉందని అయితే అనేక గ్రామాల్లో త్రాగడానికి నీరు లేని పరిస్థితి ఉందని వేలాది ఎకరాల్లో మెట్ట భూములు ఉన్నాయని వాటికి సాగునీరు లేదన్నారు. రాయలసీమ వెనుక బాటు తనానికి ఈ ప్రాంత పాలకులే ప్రధాన కారణమని సీపీఐ జిల్లా నాయకులు ఎం.రమేష్‌బాబు ఆరోపించారు. మండల కేంద్రంలో గురువారం ఆయన నాయకులతో కలిసి కరపత్రాలు విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికే వర్షాలు లేక సాగునీరు అందక పంటలు ఎండిపోయాయని, వ్రరి పొలాలు బీడు భూములు మారాయని తక్షణమే జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. వరి రైతులకు నష్ట పరిహారం చెల్లించాలన్నారు. రాయలసీమ ప్రాంతానికి కృష్ణానది జలాలలో నికరజలాలు కేటాయించి ఎత్తిపోతల ద్వారా నీరు అందించాలన్నారు.'రాష్ట్రాన్ని రక్షించండి దేశాన్ని కాపాడండి' అని కోరుతూ చేపట్టిన బస్సుజాత శుక్రవారం నంద్యాల పట్టణానికి చేరుకుంటుందని నంద్యాలలో రాష్ట్ర రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పైనే ప్రధానంగా రాష్ట్ర రైతుసదస్సు జరుగుతుందన్నారు. సదస్సులో వేలాది మంది పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సురేష్, ప్రసాదు, నాగరాజు,భాష తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌లో షెడ్యూల్డ్ కులాలకు చెందిన 296 మంది ప్రకృతి వ్యవసాయదారులకు రూ.10వేలు విలువగల 16 రకాల విత్తనాలు గల కిట్లను ఎమ్మెల్యే ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతన్నల సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తున్నదన్నారు.కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవ రెడ్డి, ఎంపిపి గజ్జల రాఘవేంద్రరెడ్డి, మార్కెట్ యార్డ్ కార్యదర్శి నారాయణస్వామి, ఏడీఏ రామ్మోహన్ రెడ్డి, ఏవో కిషోర్ కుమార్ రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి శ్రీనివాస్‌కుమార్, గంగుల రామిరెడ్డి, వ్యవసాయ అనుబంధ అధికారులు, ప్రకృతి వ్యవసాయదారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి సన్మానం

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: వైసీపీ జిల్లా కార్యదర్శి తిమోతి ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతనంగా వైసీపీ జిల్లా కమిటీ కార్యదర్శిగా ఎంపికై చేసిన సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ టౌన్ ప్రెసిడెంట్ సయ్యద్ మీర్, నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర -గడివేముల : మండల పరిధిలోని గని విద్యుత్ సబ్ స్టేషన్ నందు పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ చాకలి మధు అనారోగ్య కారణంగా జూన్‌లో మరణించినాడు. మృతుని కుటుంబానికి విద్యుత్ కాంట్రాక్టు కార్మిక 3045 యూనియన్ సభ్యులు మానవతా దృక్పథంతో రూ.లక్ష సహాయం చేశారు. రూ.లక్ష మృతుడి కూతురు పేరుమీద ఎల్ఐసిలో ఫిక్స్ డిపాజిట్ చేశారు. జిల్లా అధ్యక్షుడు ఎల్లల శరత్ కుమార్, నంద్యాల డివిజన్ అధ్యక్షులు గోపాల్, విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు కరీం, శ్రీనివాస్ రెడ్డి,మున్ని,అనూష, మధు, నాగేశ్వరరెడ్డి, శ్రీనివాస్, సంజీవ, చిన్నికృష్ణ పాల్గొన్నారు.

మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర- నందికొట్కూరు: మార్కెట్ యార్డ్ చైర్మన్,వైస్ చైర్మన్ డైరెక్టర్ల ప్రమాణ స్వీకార మహోత్సవ వేడుకలు గురువారం స్థానిక చాముండి ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డి, కర్నూలు ఎమ్మెల్యే ఆఫీజ్ ఖాన్, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా హాజరయ్యారు. ముందుగా మార్కెట్ యార్డ్ నూతన చైర్మన్ షేక్ రాహత్ జబ్బర్, వైస్ చైర్మన్ మొల్లషరీఫ్, డైరెక్టర్లను మార్కెట్ యార్డ్ అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు.

ప్రారంభమైన ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర : కోడుమూరు : ఏఐఎస్ఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక ఏపీమోడల్ స్కూల్ తోపాటు కళాశాలలోనీ విద్యార్థులతో కలిసి సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లాసహాయ కార్యదర్శి బి రంగస్వామి మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాటాలు కొనసాగిస్తూ, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం "చదువు పోరాడు-చదువుకై పోరాడు"అనే నినాదంతో సమస్యలు ఎక్కడుంటే అక్కడ ఏఐఎస్ఎఫ్ జెండా ఉంటుందన్నారు.విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న ఏకైక విద్యార్థి సంఘం ఒక్క ఏఐఎస్ఎఫ్ అన్నారు.ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిన నాటి నుండి నేటివరకు సుమారు 88యేళ్ళ సుదీర్ఘ చరిత్ర కలిగిన ఏఐఎస్ఎఫ్ శాంతి అభ్యుదయం,శాస్త్రీయ విద్యా విధానమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టలలో మౌలిక సదుపాయాలు కల్పించి,హాస్టల్లో విద్యార్థులకు సన్నబియ్యం సరఫరా చేయాలన్నారు. బీసీ, ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ హాస్టళ్లలోని శిథిలావస్థకు చేరిన భవనాలను నాడుబినేడు కింద అభివృద్ధి చేయాలని కోరారు. అదేవిధంగా పెండింగ్ లోనున్న విద్యార్థుల మెస్ కాస్మోటింగ్ చార్జీలను విడుదల చేయాలని, హాస్టల్ విద్యార్థులకు 2018 మెనూ రద్దుచేసి, 2023 నూతన మెనూ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో మండల నాయకులు వీరాంజనేయులు, కళాశాల నాయకులు మహమ్మద్ ఆజం, జయప్రకాష్,అబ్రుత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల జీతాలు చెల్లించకుండా వేధిస్తే ఉద్యమిస్తాం
ఎస్టీయు రాష్ట్ర అధ్యక్షుడు సాయి శ్రీనివాస్

విశాలాంధ్ర - నంద్యాల: ఉపాధ్యాయుల జీతాలు చెల్లించకుండా వేధిస్తే ఉద్యమిస్తామని ఎస్టీయు రాష్ట్ర అధ్యక్షుడు సాయి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. డిఎస్సి నిర్వహించకుండా ఉపాధ్యాయుల కొరత తీర్చడం సాధ్యామా, పని సర్దుబాటు అంటూ పదే పదే బోధనకు అంతరాయం కలిగిస్తే తగిన మూల్యం చెల్లించుకొంటారని ఎస్టీయు రాష్ట్ర అధ్యక్షుడు సాయి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎస్టీయు నంద్యాల జిల్లా ముఖ్య నాయకుల సమావేశం గురువారం ఎస్టీయు నంద్యాల జిల్లా కార్యలయం నందు జిల్లా అధ్యక్షుడు అజాంబేగ్, ప్రధాన కార్యదర్శి మౌలాలి అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో ఎస్టీయు రాష్ట్ర అధ్యక్షుడు సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ బదిలీలు, పదోన్నతుల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులకు మూడు నెలలుగా జీతాలు నేడు రేపు అంటూ నిర్లక్ష్యం చేస్తూపోతే ఇక సహించమని, ఉద్యమనికి సిద్ధమవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్రంలో 117 జీవో ద్వారా పాఠశాల మెర్జింగ్ పేరుతో ఉపాధ్యాయుల సంఖ్యను కుదించి ఉద్దేశపూర్వకంగానే ఉపాధ్యాయుల కొరతను సృష్టించి ప్రభుత్వ పాఠశాల నిర్వీర్యం చేయడమే కాకుండా ఉన్న ఉపాధ్యాయులను సహితం వివిధ యాప్లతో బోధనకు ఆటంకం కలుగుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి డిఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయుల కొరత నివారించకపోతే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందన్నారు. ఉద్యమాలను ఉక్కుపాదంతో అణిచి వేయాలని ప్రభుత్వం వింతగా ప్రవర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షులు చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ, సాంకేతిక కమిటీ కన్వీనర్ నాగేంద్ర కుమార్, జిల్లా బాధ్యులు నరసింహ, సీనియర్ నాయకులు ప్రసాదు, శ్రీనివాసరావు, గోపాలకృష్ణుడు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర- కొలిమిగుండ్ల : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూప్ లో ఖాళీగా ఉన్న 35 సీట్ల ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని కేజీబీవీ ఇన్చార్జి ప్రిన్సిపాల్ మహబూబ్ జాన్ కోరారు. గురువారం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పదో తరగతి ఉత్తీర్ణులైన బాలికలు ఎంపీసీ గ్రూప్ కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. జిల్లాలోని ఏ ప్రాంతం వారైనా దరఖాస్తు చేసుకోవచ్చని,అనంతపురం, కడప జిల్లా చెందిన బాలికలు కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.ఆసక్తి గల బాలికలు తనను కానీ సిబ్బందిని కానీ సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని పేద బాలికలందరూ సదునిగా పరుచుకొనేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు.

వంటకాల పోటీలు హాజరైన జిల్లా జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర - నంద్యాల : స్థానిక టెక్కే మార్కెట్ యార్డులో ప్రభుత్వం పంపిణీ చేసిన నాణ్యమైన బియ్యంతో తయారు చేసిన వంటకాల పోటీల కార్యక్రమంలో గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పరవిచంద్ర కిషోర్‌రెడ్డి, డిఆర్‌ఓ పుల్లయ్య, డిఎస్‌ఓ వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ ప్రభుత్వం అనేక వ్యయ ప్రయాసాలతో నాణ్యమైన సన్నరకం స్వర్ణ బియ్యాన్ని, సార్టేక్ చేసి బలవర్ధకమైన పోర్టిఫైడ్ కర్నల్స్ కలిపి తెల్లరేషన్ కార్డుదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ బియ్యం నాణ్యత, పోషకత్యం ప్రజలకు అర్ధమయ్యే రీతిలో జిల్లాస్థాయిలో వంటల పోటీలు నిర్వహించామని జేసీ తెలిపారు. పోటీల్లో 60 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొని పిడిఎస్ బియ్యంతో పులిహోర, పరమాన్నం వంటి సంప్రదాయ వంటలేకాక, అరిశలు, కొబ్బరి బూరెలు, మురుకులు, దోశలు, రవ్వలడ్డులు, గోంగూర రైస్ వంటి అనేక వినూత్నమైన వంటకాలు చేశారు. జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి వారికి ప్రశంస పత్రంతో పాటు బహుమతులు వరుసగా రూ.5వేలు,రూ.3వేలు,రూ.2వేలు అందజేశారు.

ప్రభుత్వ సంక్షేమాలతో టీడీపీ ఓటమి ఖాయం - ఎమ్మెల్యే గంగుల

విశాలాంధ్ర -చాగలమర్రి: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలతో తెలుగుదేశం పార్టీకి ఓటమి ఖాయం అని,అందుకే రాష్ట్రంలో నారా లోకేష్ యువగళం పేరుతో పాదయాత్ర చేస్తున్నారని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆయన బుధవారం మండల కేంద్రమైన చాగలమర్రిలోని కెజిఎన్ ఫంక్షన్ హాల్ నందు ఓ వైసిపి నాయకుని కుమారుని వివాహానికి హాజరయ్యారు.అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ నారాలోకేష్ యాత్రకు టిడిపి నాయకులు తమ బలాన్ని నిరుపించు కోవటానికి డబ్బులు, మందు ఎర చూపి వాహనాలలో తరలిస్తున్న జనాలను చూసి, తెలుగు దేశం పార్టీ అధినాయకులు వాపును చూసి బలుపు అని ఆయన ఎద్దేవా చేశారు.తెలుగుదేశం నాయకులు కల్ల బొల్లి మాటలు ఎన్ని చెప్పిన నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు.ఎన్నికలు దగ్గర పడుతున్నాయని యువగళం పేరుతో పాదయాత్ర చేపట్టి ప్రజలకు అలవికాని హామీలు ఇస్తున్నారన్నారు. బిజేపికి 2019 ఎన్నికలలో వెన్నుపోటు పొడిచి రాష్ట్రంలో అధికారాన్ని దక్కించుకొవటానికి మళ్ళీ బిజేపికి దగ్గరవ్వటానికి వివిధ ప్రయత్నాలు చేస్తున్న చంద్రబాబు నాయుడు తీరును ప్రజలు గమనిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికలలో ప్రజలు టిడిపికి తగిన బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. సంక్షేమం. ప్రజలు ఒకసారి టీడీపీ చేతిలో మోసపోయారని మళ్ళి మోసపోవటానికి సిద్ధంగా లేరన్నారు. వైసిపి నాయకులు,ఎమ్మెల్యేలు, ఎంపిలు అనునిత్యం ప్రజల్లోనే ఉండి వారి సమస్యలను వెనువెంటనే పరిష్కరిస్తున్నామన్నారు. ప్రజల ఇంటి వద్దకు వెళ్ళి ఓటు అడిగే హకు ఒక్క వైసీపీకే ఉందన్నారు. మండలంలో 155 కొత్త పెన్షన్లు కూడా మజూరు అయ్యాయన్నారు.

ఈ కార్యక్రమంలో వైసిపి,ఎపి స్టేట్ మైనారిటీ సెల్ ప్రధానకార్యదర్శి షేక్. బాబులాల్, ఎంపిపి వీరభద్రుడు, ప్రచార కార్యదర్శి రఫీ, పుల్లయ్య,మాబుసాబ్, ఎంపిటిసి ఫయాజ్, సూర్య నారాయణ,గోవిందయ్య,నాగేంద్ర,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్ర.. ఓ ప్రభంజనం

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాద యాత్ర రాష్ట్ర చరిత్రలో ఓ ప్రభంజనం అని సీనియర్ నాయకులు వంగాల శివరామిరెడ్డి, కంచర్ల గోవిందరెడ్డిలు అన్నారు. గురువారం లోకేష్‌బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర 200వ రోజుకు చేరుకోవడంతో శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక మార్కెట్ యార్డు నుంచి నంద్యాల టర్నింగ్ వరకు సంఘీభావ పాదయాత్ర చేపట్టారు. ఆత్మకూరు పట్టణ అధ్యక్షుడు వేణుగోపాల్, బండి ఆత్మకూరు మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి, క్లస్టర్ ఇంఛార్జిలు మల్లేశ్వరరెడ్డి, రాజారెడ్డి, శాబుద్దీన్, మల్లికార్జునరెడ్డి, వెలుగోడు మాజీ సర్పంచ్ ఎం.ఏ కలాం, కలిముల్లా, వెంకటేశ్వర్లు, గిరిరాజు, నాఘుర్, అబ్దుల్లాపురం బాషా, జకీర్, ఫకృద్దిన్, గంగాధర్ రెడ్డి, రమేష్ గౌడ్, సరోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్యాపిలి : రాష్ట్రంలో లోకేష్ యువగల పాదయాత్ర మొదలు పెట్టినప్పటి నుండి వైసీపీ నాయకులకు వణుకు పుట్టిందని డోన్ నియోజకవర్గ ఇన్చార్జి ధర్మవరం సుబ్బారెడ్డి, జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ అన్నారు. గురువారం లోకేష్ పాదయాత్ర 200 రోజులు పూర్తయినందుకు పట్టణంలో వెంకటేశ్వర స్వామి దేవాలయం నుండి సాయిబాబా గుడి వరకు డోన్ నియోజకవర్గం ఇన్చార్జి ధర్మవరం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు.నియోజకవర్గ పరిశీలకులు కాటమయ్య టిడిపి రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ, గంధం శ్రీనివాసులు, టిడిపి నాయకులు, వెంకటేశ్వరరెడ్డి, అంకిరెడ్డి,చిన్న సుంకయ్య, గొల్ల రామ్మోహన్, గండికోట సుబ్బయ్య, నాగేంద్ర, గండికోట రామాంజనేయులు, చల్ల వీరాంజనేయులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాకు 13 వేల టన్నుల కాంప్లెక్సు ఎరువులు

విశాలాంధ్ర - చాగలమర్రి : నంద్యాల జిల్లాకు మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వం 13000ల టన్నుల కాంప్లెక్స్ ఎరువులను దిగుమతి చేసిందని జిల్లా మేనేజరు నాగరాజు తెలిపారు. ఆయన గురువారం మండలంలోని మద్దురు గ్రామంలోని ఆర్బీకెను సందర్శించారు. ఆయన దొర్నిపాడు, ఉయ్యాలవాడ మండలాలలోని ఆరిబికెలను కూడా తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం ఆయన గ్రామ సచివాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ రైతులు సాగు చేసే పంటలకు అనుగుణంగా కాంప్లెక్స్ ఎరువులను ఆర్ బికెలలో అందుబాటులో ఉంచుతుందన్నారు. ప్రభుత్వం యూరియా 50 శాతం, డిఎపితో పాటు కాంప్లెక్స్ ఎరువులను నిష్పత్తిని బట్టి కేటాయిస్తుందని ఆయన అన్నారు.

నంద్యాల జిల్లాలో 411 ఆర్ బికెలు ఉన్నాయని, వాటిలో ఇప్పటి వరకు 2321 డిఎపి. 1415 ఎన్ పి కె, యూరియా 2200, ఎంఓపి 75 మేట్రిక్ టన్నుల ఎరువుల నిల్వలున్నాయని ఆయన తెలిపారు. అందుబాటులో ఉన్న ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అంతే కాకుండా ప్రభుత్వం పసుపు పంటకు ప్రకటించిన మద్దతు ధర 1క్వింటాకు రూ.6850 ల ప్రకారం నంద్యాల జిల్లాలో రైతుల నుండి సుమారు 1030 టన్నుల పసుపును కొనుగోలు చేసినట్లు మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ నాగరాజు తెలిపారు. ఆయన వెంట వ్యవసాయ అసిస్టెంట్ మణి, సచివాలయ కార్యదర్శి మనోజ్, డిజిటల్ అసిస్టెంట్ గోవర్ధన్ సచివాలయ సిబ్బంది ఉన్నారు.

గడువులోగా పనులు పూర్తి చేయండి కలెక్టర్

విశాలాంధ్ర -వెలుగోడు: మండల కేంద్రమైన వెలుగోడులో నూతనంగా నిర్మించిన సామాజిక ఆరోగ్య కేంద్రంలో పెండింగ్లో ఉన్న పనులు వారం రోజుల్లో పూర్తిచేసి రోగులకు అందుబాటులోకి తీసుకురావాలని ఏపీఎంఎస్ఐడిసి ఈఈని జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్ ఆదేశించారు. గురువారం వెలుగోడు మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం, రైతు భరోసా కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేస్తూ డాక్టర్లు ఎఫ్అర్ఎస్ అటెండెన్స్ వేస్తున్నారా, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారా, లక్ష్యం మేరకు ప్రసవాలు జరుపుతున్నారా, పేషెంట్లకు యాంటీబయోటిక్ ఇస్తున్నారా తదితర విషయాలను డాక్టర్ వేణుగోపాలకృష్ణను అడిగి తెలుసుకున్నారు. మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలన్నింటినీ అనుసంధానం చేసుకొని పేషంట్లను బయటికి పంపకుండా సి హెచ్ సి సెంటర్ లోనే మెరుగైన వైద్య సర్వీసులు అందించాలన్నారు. పేషంట్లను జిల్లా ఆస్పత్రులకు పంపకుండా ఇక్కడే అన్ని రకాల వైద్య పరీక్షలతో పాటు వైద్యచికిత్సలు కూడా అందించాలన్నారు. ఈసీజీ, అల్ట్రాసౌండ్ తదితర పరీక్షలన్నింటిని ల్యాబ్‌లలో తప్పనిసరిగా చేపట్టాలన్నారు. ఎన్ఐసీయూ హెూమియోపతి యూనిట్ ను కూడా కలెక్టర్ తనిఖీ చేస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల కేంద్రంలోని 3వ రైతు భరోసా కేంద్రాన్ని తనిఖీ చేస్తూ రసాయనిక ఎరువుల స్టాక్ వివరాలు, ఈక్రాఫ్ బుకింగ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.కియస్క్ పనితీరు , ఎరువుల లభ్యత గురించి అడిగారు. వరి పంట నమోదు పరిశీలించారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో సాగునీటి కాలువల కింద ఉన్న రైతులు ఆరుతడి పంటలు వేసుకునేలా ప్రోత్సహించాలని వ్యవసాయ అధికారులను కలెక్టర్ సూచించారు. ఎరువులు, పురుగు మందుల దుకాణాలను తరచూ తనిఖీలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగోడు మండల తహశీల్దార్ నారాయణరెడ్డి, ఎంపీడీవో అమానుల్లా, ఎస్.ఐ వెంకట ప్రసాద్, విఆర్వో చక్రి, వ్యవసాయ సిబ్బంది రామకృష్ణ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి భవిష్యత్తుకు గ్యారెంటీ

విశాలాంధ్ర - నంద్యాల : ఆంధ్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ శుక్రవారం నుంచి 45 రోజులపాటు జరిగే "బాబు షూరుటి ఆంధ్ర ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ" డోర్‌టూడోర్ కార్యక్రమం ఎలా నిర్వహించా లనే విషయంపై నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, మాజీ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎవి సుబ్బారెడ్డిల ఆధ్వర్యంలో స్థానిక రైల్వేస్టేషన్ దగ్గర ఉన్న హృదయ ఇన్ హెూటల్ నందు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వచ్చె ఎన్నికల్లో పార్టీ గెలుపు కషి చేయాలన్నారు.

ఎమ్మెల్యేకు రాఖీ కట్టిన చైర్మన్

విశాలాంధ్ర - నంద్యాల : నియోజకవర్గ అక్క చెల్లమ్మలకు రాఖీ పౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. నంద్యాల పట్టణ ప్రజలందరూ రాఖీపండుగను ఘనంగా జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ షేక్ మాబున్నిసా, మహిళ కౌన్సిలర్లు ఎమ్మెల్యేకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. అన్నాదమ్ముళ్లకు రాఖీలు కట్టడం ద్వారా తమకు రక్షణగా నిలువాలని అక్కాచెల్లెళ్లు ఆకాంక్షిస్తారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కుటుంబ బంధాలు, రక్త సంబంధాల్లోని ఔన్నత్యాన్ని, మానవ సంబంధాల్లో పరమార్థాన్ని తెలియజేస్తుందన్నారు. భారతీయ సంస్కృతికి, జీవనతాత్వికతకు రాఖీ పండుగ వేదికగా నిలుస్తుందని రాఖీని రక్షా బంధంగా భావించే ప్రత్యేక సంస్కృతి మనదని ఎమ్మెల్యే శిల్పా పేర్కొన్నారు.జిల్లా వ్యాప్తంగా ఈవేడుకలు పండుగ వాతావరణంలో జరుపుకున్నారు.

బీరువా విరాళం

విశాలాంధ్ర - బనగానపల్లె : స్థానిక బార్ అసోసియేషన్ న్యాయవాదుల సౌకర్యార్థమై అవుకు జడ్పీటీసీ సభ్యురాలు చల్లా శ్రీలక్ష్మి పెద్ద అల్మారాల బీరువా విరాళంగా అందజేశారు. బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు జెడ్ వి కృష్ణారెడ్డి విన్నపం మేరకు ఆమె వెంటనే స్పందించి ఏర్పాటు చేశారు. ఈ మేరకు గురువారం సదరు బీరువా అందజేశారు. తదితరులు చల్లా శ్రీలక్ష్మితో వీడియోకాల్‌లో మాట్లాడి ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 1, సెప్టెంబర్ 2023

హాల్ టికెట్ కావాలంటే.. మెస్ బిల్లులు చెల్లించాల్సిందే..

విశాలాంధ్ర- కర్నూలు సిటీ: హాల్ టికెట్లు కావాలంటే మెస్ బిల్లులు చెల్లించాల్సిందేనన్న రాయలసీమ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆనందరావు నిబంధనలు విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావాన్ని చూపిస్తున్నాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి సోమన్న అన్నారు. గురువారం చాణిక్యపురి కాలనీలోని సి ఆర్ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యూనివర్సిటీలో వైస్‌ఛాన్సలర్ నియంతృత్వాన్ని చూసి తట్టుకోలేక వందలాది మంది విద్యార్థులు తమ చదువులకు స్వస్తిచెబుతూ బయటికి వెళ్ళిపోతున్నారని చెప్పారు.ప్రశ్నించిన విద్యార్థులను డిటేల్స్‌పేరుతో సస్పెండ్ చేయటం, న్యాయం కోసం పోరాడే విద్యార్థులను వర్సిటీలోకి అడుగు పెట్టనీయకుండా బెదిరింపులకు పాల్పడడం వీసీకి నిత్య కృత్యంగా మారిందన్నారు.వర్సిటీలో విద్యార్థులు మెస్సులో తిన్నా తినకపోయినా నెలసరి మెస్సు బిల్లు ఒకేసారి చెల్లించాలని తెగేసి చెప్పడం దుర్మార్గమన్నారు. గతంలో విద్యార్థులు ఎన్ని రోజులు మెస్‌లో తింటే అన్ని రోజులు మాత్రమే బిల్ చెల్లించే వారని, వీసీ ఆనందరావు విద్యార్థులు తిన్న తినక పోయిన 4 నెలల మెస్సు బిల్లు ఒకేసారి చెల్లించాలని లేకపోతే హాల్ టికెట్లు ఇవ్వం, ఎగ్జామ్స్ నిర్వహించమని బెదిరిస్తూ విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని చెప్పారు. విద్యార్థుల పాలిట వైస్ ఛాన్సలర్ జలగలాగా తయారయ్యారని విమర్శించారు. ఆనందరావుపై ఇప్పటి వరకు గవర్నర్ చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికైనా వీసిపై చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని, లేని ఎడల రాయలసీమ వర్సిటీ ఎదుట విద్యార్థులను కలుపుకొని నిరాహార దీక్ష చేపడతామని ఆయన హెచ్చరించారు.

సమావేశంలో ఏఐఎస్ఎఫ్ కర్నూలు నగర సహాయ కార్యదర్శి అశోక్, నగర నాయకులు రవి ,కళ్యాణ్, రంగ స్వామి, రాజశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరు లోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో 2023 - 2024 విద్యా సంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో ఉన్న ఖాళీ సీట్లకు టెన్త్ పాసైన విద్యార్థినీలు దరఖాస్తు చేసుకోవాలని విద్యాలయం ప్రత్యేక అధికారిణి రుక్సానా పర్వీన్ గురువారం తెలిపారు. మొత్తం 24 సీట్లు ఖాళీగా ఉన్నాయని, ఆసక్తి గల బాలికలు విద్యాలయంలో సంప్రదించాలని కోరారు. మరిన్ని వివరాలకు 83410 12231 నెంబర్‌కు ఫోన్ చేయాలని ప్రత్యేక అధికారిణి రుక్సానా పర్వీన్ కోరారు.

బస్సుయాత్రను వేలాదిగా తరలిరండి

సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య

కోడుమూరు: సమావేశంలో మాట్లాడుతున్న బి.గిడ్డయ్య

గోనెగండ్ల: గోడ పత్రిక విడుదల చేస్తున్న సీపీఐ నాయకులు

పత్తికొండ: మాట్లాడుతున్న మండల కార్యదర్శి రాజాసాహెబ్

విశాలాంధ్ర-కోడుమూరు: నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరుకు శనివారం విచ్చేస్తున్న సీపీఐ ప్రచార జాతబస్సు యాత్రకు వేలాదిగా పార్టీ శ్రేణులు, ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పిలుపునిచ్చారు.గురువారం స్థానిక ఏఐటీయూసీకార్యాలయంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని రక్షించండి-దేశాన్ని కాపాడండి అనే నినాదంతో రాష్ట్రంలో పెండింగ్‌లోనున్న ప్రాజెక్టులను సత్వరమే పూర్తి, నిరుద్యోగులకు ఉపాధి కల్పన, రాష్ట్రానికి ప్రత్యేక హోదాతో ప్రత్యేక ప్యాకేజీ తీసుకురావాలని డిమాండ్ చేస్తు ఆగస్టు 17నుండి మొదలై 2నెల 8 వరకు జరిగే బస్సు యాత్రను జయప్రదం చేయాలని కోరారు.ఈ బస్సు యాత్ర ఈనెల 2న కోడుమూరు పాతబస్టాండ్ సెంటర్లో బహిరంగ సభను,అలాగే అన్ని నియోజకవర్గాల సమస్యలపై పెద్ద ఎత్తున 8న తిరుపతిలో జరిగే రాష్ట్రస్థాయి బహిరంగ సభ జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కోడుమూరు ప్రాంతంలో తాగునీరు లేక అనేక ఇబ్బందులు వదుతున్నారని, సమీపంలోనే గాజులదిన్నె ప్రాజెక్టు ఉన్న కోడుమూరుకు తాగునీటి సమస్య ఉందని ఆయన అభిప్రాయ పడ్డారు. కోడుమూరు నియోజకవర్గంలోనే పెద్ద ప్రాజెక్టు అయిన గుండ్రేవుల ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేయాలని నిధులు కేటాయించి నిర్మాణ పనులు చేపట్టాలని,రైతులకు మార్కెట్ యార్డ్ సౌకర్యం కల్పించాలని,గిడ్డంగులు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలనీ,తదితర ప్రజా సమస్యలను పరిష్కరించాలని తెలియజేశారు.ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి బీరాజు, పట్టణ కార్యదర్శి రాముడు, ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి మద్దూరు చిన్న రాము డు, హమాలి వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ బీ బజారి, మోటార్ వర్కర్స్‌యూనియన్ కార్యదర్శి భాస్కర్ లు పాల్గొన్నారు.

గోనెగండ్ల: 2న పత్తికొండకు రానున్న బస్సు జాతను జయప్రదం చేయాలని సీపీఐ నాయకులు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పంపన్న గౌడ్,సీపీఐ మండల కార్యదర్శి నాగప్ప, నాయకులు మద్దిలేటి, నాయుడు, మండల సహాయ కార్యదర్శి మునుస్వామి , సుధాకర్, శరత్ కుమార్,ఇలియాజ్, రాఘవ, మురళి, దినేష్ రాకేష్,రంగన్నలు పాల్గొని గురువారం గోడ పత్రిక విడుదల చేశారు.

పత్తికొండ: ఈనెల 2న పత్తికొండలో తలపెట్టిన సీపీఐ బస్సు యాత్ర బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ సీపీఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని దూదేకొండ, కోతి రాళ్ల, పులికొండ, కనక దిన్నె, హొసూర్, పుచ్చకాయల మాడ గ్రామాలలో సీపీఐ ప్రతినిధి బృందం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు కారన్న, ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు రమేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేపడతాం

విశాలాంధ్ర- ఆదోని రూరల్ : ప్రజలు, కార్మికులు,ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించేంత వరకు పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న పాలన వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఎప్పటికప్పుడు ఉద్యమాలు చేపడతామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అజయ్‌బాబు, మండల కార్యదర్శి కల్లుబావిరాజు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వెంకన్నలు అన్నారు. గురువారం మండలంలోని చిన్నహరివాణంలో బస్సు యాత్రదిగ్విజయం చేయాలని కోరుతూ గోడపత్రిక విడుదల చేశారు. గ్రామశాఖ కార్యదర్శి మల్లేష్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

గవర్నర్‌కు ఘన స్వాగతం

విశాలాంధ్ర బ్యూరో- కర్నూలు : మంత్రాలయ శ్రీరాఘవేంద్రస్వామి 352వ ఆరాధనోత్సవాల్లో పాల్గొననున్న సందర్భంగా హైదరాబాదు రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి కర్నూలుకు రోడ్డు మార్గంలో బయలుదేరి మధ్యాహ్నం 2:10ని.లకు కర్నూలు పోలీసు అతిథి గృహం చేరుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌కి జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికారు.రాష్ట్ర గవర్నర్ కు జడ్‌పి ఛైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, డిఐజి సెంథిల్ కుమార్, జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్, మేయర్ బివై. రామయ్య, మున్సిపల్ కమీషనర్ భార్గవ్‌తేజ, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, శాసనసభ్యులు హఫీజ్‌ఖాన్,41వ వార్డు కార్పొరేటర్ శ్వేతారెడ్డిలు స్వాగతం పలికారు. అనంతరం మధ్యాహ్నం 3:40ని.లకు పోలీసు అతిథిగృహం నుండి మంత్రాలయం బయలుదేరి వెళ్లారు.

చైల్డ్ హెల్ప్ లైన్ 1098కు సమాచారం ఇవ్వాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా, తప్పి పోయిన పిల్లలు, బాలకార్మికులు, వేదింపులకు గురవుతున్న పిల్లలు తదితర ఏలాంటి సమస్యలో ఉన్నా, గమనించినా చైల్డ్ హెల్ప్ లైన్ -1098 కి సమాచారం అందించాలని ఉచిత న్యాయసేవా సదస్సు పారలీగల్ వాలంటీర్ రాయపాటి శ్రీనివాసులు కోరారు. ఉచితన్యాయ సేవాసమితి అధ్యక్షులు నాగవెంకట శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గురువారం కర్నూలు టౌన్ మోడల్ పాఠశాలలో బాలల హక్కులు, బాలల సమస్యలు, బాల్య వివాహ నిషేధచట్టం-2006" పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సేఫ్‌టచ్,అన్‌సేఫ్ టచ్‌పై కోమల్ వీడియో ద్వార బాలికలకు చూపించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రోజాకుమారి, చైల్డ్ హెల్ప్‌లైన్ -1098 కోఆర్డినేటర్ సుంకన్న, సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ భీమా నగదు పంపిణీ

విశాలాంధ్ర- పెద్దకడబూరు : మండల పరిధిలోని చిన్నతుంబలంలో లింగమ్మ అనారోగ్యంతో మృతి చెందారు.గురువారం మృతురాలి సోదరుడు కురువ లింగన్నకు వైఎస్ఆర్ భీమా కింద ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు ఎంపీటీసీ బడెమ్మ, వైసీపీ నాయకులు తెలుగు చిన్న వీరేష్, మహదేవ, కడబూరి, లక్ష్మన్న వెల్ఫేర్ అసిస్టెంట్ పుణ్యావతి తక్షణ సాయంగారూ.10వేలు నగదు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ భీమా పథకం పేదలకు వరంలాంటిదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఇస్సాక్, ఉసేని, నరసింహాచారి, రాజు, భీమన్న, యోహన్, వాలంటీర్ వెంకటేష్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

వరిలో కాలిబాటలు తీయాలి

విశాలాంధ్ర- సి.బెళగల్ : వరిపంట వేసే ప్రతి రైతు వరినాటు వేసే సమయంలో ఆ వరి పంటలో కాలి బాటలు తీయడం చాలామంచిదని ఏఈఓ సిద్దు అన్నారు. గురువారం మండల పరిధిలోని కొండాపురంలో గ్యాప్‌వరి పొలంబడి కార్యక్రమాన్ని ఏఓ మల్లేష్ కుమార్ ఆదేశాల మేరకు పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ పొలంబడిలో భాగంగా వరిపంట సాగు చేసే ప్రతి రైతు తప్పనిసరిగా పంటలో కాలిబాటలు తీయడంతో పురుగులు,తెగుళ్ల యొక్క తాకిడి తక్కువగా ఉండి రైతులు అధిక దిగుబడిని పొందుతారని రైతులకు సూచించారు. కొండాపురంలోని వరి పంటలో ఎలా కాలిబాటలు తీయాలి అనే విషయాలపై రైతులకు అవగాహన కల్పించి వరి పంటలో వ్యవసాయ సిబ్బంది దిగి కాలిబాటలు తీయించారు. కార్యక్రమంలో ఆయన వెంట వి ఏఏ నాయక్, జడ్‌బిఎన్ఎఫ్ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

ఇసుజు డీమాక్స్ ఎస్ క్యాబ్ జెడ్నీ విడుదల

విశాలాంధ్ర - కర్నూలు బళ్లారి చౌరస్తా : ఇసుజు డి మాక్స్ ఎస్ క్యాబ్ జెడ్నీ" మార్కెట్‌లోకి విడుదల చేశారు. గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇసుజు మోటార్స్ ఇండియా డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ టోరు కిషి మోటో మాట్లాడుతూ విశ్వసనీయత, పనితీరు మా వాహనాల ప్రత్యేకతకు మారు పేరుగా నిలుస్తుందని చెప్పారు. డ్రైవర్, కో డ్రైవర్ ఇద్దరికీ రక్షణ కోసం ఎయిర్ బ్యాగు లతో అత్యుత్తమ భద్రత ఉంటుందన్నారు. పెరుగుతున్న వాహన వినియోగదారుల కమ్యూనిటీకి మద్దతు ఇవ్వడానికి, సౌకర్యవంతమైన అమ్మకాలు, సర్వీసు టచ్ పాయింట్లను అందించడానికి మా డీలర్ షిప్ నెట్వర్క్ ను కూడా పెంచుతున్నామన్నారు.

ఇసుజు డి మాక్స్ ఎస్ క్యాబ్ జెడ్నీ" విడుదల చేశామని తెలపడానికి తమకి ఎంతో గర్వంగా ఉందన్నారు. స్మార్ట్ మరియు విభిన్నమైన వర్క్ హెూర్స్ ఎస్ క్యాబ్ జెడ్, సి వి క్రూ క్యాబ్ విభాగంలో 18 అత్యున్నతశ్రేణి ఫ్యూచర్లు సహావై కంటే ఎక్కువ కొత్త ఫీచర్లు కలిగి ఉంద న్నారు. అభివృద్ధి చెందుతున్న భారతీయ వ్యాపారవేత్తలు నిపుణుల ఆకాంక్ష ను తీర్చనుందని టోరు కిషిమోటో పేర్కొన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర - కర్నూలు : జిల్లాలో ఈఏడాది ఖరీఫ్‌లో ఆశాజనకంగా వర్షాలులేక, పంటలన్నీ ఎండిపోతున్నాయని తక్షణమే రైతాంగాన్ని ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం డీఆర్‌ఓ నాగేశ్వరరావుకు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.జగన్నాథం మాట్లాడుతూ కర్నూలు, కల్లూరు, కోడుమూరు, గోనెగండ్ల,నందవరం, ఎమ్మిగనూరు, మంత్రాలయం,కోసిగి, ఆదోని,ఆలూరు,ఆస్పరి, పత్తికొండ, దేవనకొండ,మద్దికెర, తుగ్గలి, క్రిష్ణగిరి, వెల్దుర్తి తదితర మండలాల్లో నెల రోజులుగా వర్షాలు లేవన్నారు. దీంతో రైతులు సాగుచేసిన కంది, జొన్న, సజ్జ, పత్తి, మిరప, ఉల్లి, వేరుశనగ, ఆముదం పంటలన్నీ పూర్తిగా ఎండి పోయా యని ఆందోళన వ్యక్తం చేశారు. ఎకరానికి రూ.40 నుండి రూ.80 వేల వరకు పెట్టుబడి పెట్టారన్నారు. పంటలు వర్షాభావంతో ఎండిపోతుండంతో రైతులు అందోళన చెందుతున్నారన్నారు. ప్రభుత్వాధికారులు ఏమాత్రం పట్టించు కోవడం లేదన్నారు. ప్రభుత్వం ఖరీఫ్‌లో తీసుకున్న బ్యాంకురుణాలు మాఫీ చేసి, ఎకరానికి రూ.50 వేల ప్రకారం నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఒకవేళ వర్షాలు వస్తే వెంటనే పంటలు వేసుకోవడానికి రైతులకు 90% సబ్సిడీపై విత్తనాలు అందజేయాలని కోరారు. పంటలన్నీ ఎండిపోవడంతో ఇన్సూరెన్స్ పూర్తి స్థాయిలో వర్తింపచేయాలన్నారు. కార్యక్రమంలో కల్లూరు మండలం రైతు సంఘం నాయకులు ధంబోళం శ్రీనివాసరావు, పుల్లన్న,రామాంజనేయులు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

బస్సుయాత్రకు ముస్తాబవుతున్న కందనవోలు

విశాలాంధ్ర బ్యూరో -కర్నూలు : కేంద్రంలో మోడీ ప్రభుత్వాన్ని గద్దెదించడమే లక్ష్యంగా సీపీఐ రాష్ట్రసమితి ఆధ్వర్యంలో చేపట్టిన బస్సుయాత్ర శుక్రవారం నంద్యాల చేరుకోవడం జరుగుతుంది. నంద్యాలలో రైతుసంఘం ఆధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహించడం జరుగుతుంది. సాయంత్రం కర్నూలు చేరుకోనుండటంతో నగరంలోని నంద్యాల చెక్‌పోస్టు వద్ద సీపీఐ ప్రజాసంఘాల నాయకులు పెద్దఎత్తున స్వాగతం పలుకుతూ గోడరాతలు, పెక్సీలు, స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు. నంద్యాల చెక్‌పోస్టు నుండి బైక్ ర్యాలీ, జిల్లా పరిషత్ నుండి భారీప్రదర్శన నిర్వహించడం జరుగుతుంది. పాత బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ లో బారీ బహిరంగ సభల ఏర్పాటు చేయడం జరిగింది.ఈ బహిరంగ సభకు పెద్దఎత్తున సీపీఐ, ప్రజాసంఘాల నాయకులతోపాటు ప్రజలు హాజరయ్యే విధంగా పార్టీశ్రేణులు ప్రయత్నాలు చేస్తున్నారు. 2న శనివారం కోడుమూరులో రోడ్‌షో , ఆలూరులో బహిరంగ సభ మధ్యాహ్నం భోజనం, సాయంత్రం పత్తికొండలో రోడ్‌షో బహిరంగ సభ అక్కడే బస చేస్తారు. 3న డోన్‌లో రోడ్‌షో డోన్ పాతబస్టాండ్‌లో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుంది. నంద్యాల, కర్నూలు జిల్లాలో చేపట్టిన బస్సుయాత్ర విజయవంతం కోసం పార్టీ, ప్రజాసంఘాల నాయకులు పెద్దఎత్తున గత 10 రోజుల నుండి జీపు జాత చేపట్టి ప్రచారం నిర్వహించారు. ఈ బస్సుయాత్రలో సీపీఐ రాష్ట్ర నాయకత్వంతో పాటు కర్నూలు, నంద్యాల జిల్లాలోని పార్టీ,ప్రజా సంఘాల నాయకులు పాల్గొంటారు.

స్వామి అభిషేకానికి నీళ్లేవీ..

ఎమ్మెల్యేకు అక్రమ ఇసుక, కర్ణాటక మద్యం విక్రయంపై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదుతుంగభద్ర నుండి నీరు విడుదల చేయకపోతే ఎమ్మెల్యేల ఇళ్లను ముట్టడిస్తాం

లోకేష్ యువగళం యాత్రకు సంఘీభావ యాత్రలో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి తిక్కారెడ్డి

విశాలాంధ్ర-కోసిగి : మంత్రాలయం రాఘవేంద్ర స్వామి ఆరాధనోత్సవాలు జరుగుతున్నాయి.స్వామివారికి అభిషేకం చేయడానికితుంగభద్రనదిలో చెంబుడునీళ్లు లేవనీ మంత్రాలయం తెలుగుదేశంపార్టీ ఇన్చార్జి తిక్కారెడ్డి అన్నారు. గురువారం యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా పాదయాత్రకు సంఘీభావంగా మండల పరిధిలోని చింతకుంట నుండి కోసిగి రేణుక ఎల్లమాంబ దేవాలయం వరకు 5 కి.మీ.వరకు కార్యకర్తలతో కలిసి, మండలం కన్వీనర్ జ్ఞానేష్ అధ్యక్షతన,పార్టీ పరిశీలకులు శివబాల,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో పాద యాత్ర చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి అక్రమ ఇసుక, కర్ణాటక మద్యము అమ్మడం తప్ప అభివృద్ధి చేసిందేమి లేదన్నారు.గత ఎన్నికలలో తిక్కారెడ్డికి ఓట్లు వేయకండి చంద్రబాబు నాయుడు పాలన వస్తే వర్షాలు రావని చెప్పిన వైసీపీ నాయకులు,ఇప్పుడు బంగారు పాదమైన జగన్మోహన్‌రెడ్డి పాలనలో వర్షాలు ఎందుకు రావడం లేదన్నారు. వర్షాలు లేక వేసిన పంటలు పత్తి, మిరప పూర్తిగా ఎండిపోయాయన్నారు. జూలై , ఆగస్టు, సెప్టెంబర్ వచ్చిన వర్షాలు లేక ఓవైపు కరెంటు లేక పంటలు ఎండిపోయాయన్నారు. అయితే బోర్ల కింద ఉన్న పంటలను పండించుకుందామంటే కరెంటు లేక కరెంటు ఎప్పుడు వస్తుందో తెలియక రైతులు తీవ్రఇబ్బందులు పడుతున్నారన్నారు. టీడీపీ ప్రభుత్వంలో రైతులకు 9 గంటల విద్యుత్‌తో పాటు ప్రజలకు 24 గంటల విద్యుత్ ఇచ్చిన ఘనత టీడీపీదే నన్నారు. చంద్రబాబు నాయుడుతో మాట్లాడి అసంపూర్తిగా ఉన్న పులికనుమ ప్రాజెక్టును ప్రత్యేక నిధుల తీసుకొచ్చి నీరు నింపి రైతులకు అందించామన్నారు. చంద్రబాబుతో గొడవపడి రైతుల బాగు కోసం 5 లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టులను సాంక్షన్ చేసిన ఘనత కూడా టీడీపీదేనన్నారు. రైతుల తరఫున వారి కష్టాలను ప్రశ్నించడానికి ప్రతిపక్షంగా మాకు అడిగే హక్కు ఉందన్నారు. కోసిగి కొండల్లో చిరుతపులులు సంచరిస్తున్నాయి వెంటనే అటవీశాఖాధికారులకు సమాచారం ఇచ్చి ప్రజలను రక్షణ కల్పించాలని కోరారు.తుంగభద్ర హెూస్పేట్ డ్యాం నుంచి దిగువకు రెండు టీఎంసీల నీరు నదిలో విడుదల చేయించాలని లేని పక్షంలో జిల్లాలోని ఎమ్మెల్యేలా ఇళ్ళ దగ్గరకు వచ్చి కార్యకర్తలతో ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి, రాష్ట్రకార్యదర్శి అడివప్పగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప, మండల నాయకులు వెంకటేశ్వర్లు, అయ్యన్న, భరద్వాజ్‌శెట్టి, నాడిగేని రంగన్న, కోండగేని వీరారెడ్డి, మైనార్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి ఉమర్‌సాబ్, నియోజకవర్గ అధ్యక్షులు టిప్పుసుల్తాన్, అబ్దుల్‌సాబ్, ఖలందర్, ఉసేని, తెలుగు మహిళ జిల్లా కార్యదర్శి నరసమ్మ, సరోజమ్మ, రూతమ్మ, ఐ.టీడీపీ బృందం సల్మాన్ రాజు,మంజునాథ్, భూంపల్లి నీలకంఠ, లక్ష్మారి చిదానంద, దుద్ది నాగేష్, దుద్ది ఉసేని, హనుమంతు, ఐరన్గల్ బసవరాజు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కదిలిన కమ్యూనిస్టుల బస్సు యాత్ర....

విశాఖ ఉక్కు పరిరక్షణ కొరకు ఈయాత్ర.. పోలవరం ప్రాజెక్టు పూర్తి కొరకు యాత్ర..రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కావాలని కాంక్షించే యాత్ర... ఉత్తరాంధ్ర అభివృద్ధి కోరే యాత్ర.. రాయలసీమలో కరువు నివారణ కోసం ఈయాత్ర..రాష్ట్రంలో నూతన పరిశ్రమలు కోరే యాత్ర.. నిరుద్యోగుల జీవితాలను మార్చాలంటున్న యాత్ర.. ప్రజలపై విద్యుత్ బారాలను తగ్గించాలనే యాత్ర.. చెత్త ప్రభుత్వాలపై గర్జించే యాత్ర.... పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని సాగుతోంది ఈయాత్ర..పెరిగిన నిత్యావసర ధరలను తగ్గించాలని యాత్ర..మహిళలపై దాడులను అరికట్టాలని యాత్ర.. రాష్ట్ర ప్రజలను చైతన్య పరిచే ఈయాత్ర.. రాష్ట్ర అభివృద్ధి అజెండాగా యాత్ర.. రాష్ట్రాన్ని రాక్షసపాలన నుండి కాపాడేయాత్ర .. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదించే యాత్ర.. పాలక ప్రతిపక్షాలను మేలు కొలుపుయాత్ర.. మేధావులను ఆలోచింపజేసే యాత్ర.. అభివృద్ధికి అగ్రజ్వాలలను రగిలించే యాత్ర. ప్రభుత్వాలపై పోరాటాలకు రూప కల్పనా యాత్ర.. ప్రభుత్వ విధానాలను పెకిలించే యాత్ర...రాష్ట్రాన్ని కాపాడా లని నినదించే యాత్ర.,సీపీఐ ఆధ్వర్యంలో ఆగస్టు 17 నుండి సెప్టెంబర్ 06 వరకు, విశాఖపట్నం నుండి తిరుపతి వరకు జరుగుతున్న బస్సు యాత్ర... సందర్భంగా..

జె.రవిమోహన్, సీపీఐ సర్పంచ్ బి.బొంతి రాళ్ళ, క్రిష్ణగిరి మండలం కర్నూలు జిల్లా.

చిన్ననాటి స్నేహితుల ఔదార్యం

విశాలాంధ్ర - కోడుమూరు : పేదవాడైన తమ చిన్ననాటి మిత్రుడి కుమార్తె పెళ్లికి హాజరైన మిత్రులంతా ఆర్థికంగా తమకు తోచినంత సహకరించి మిత్రుడికి అండగా నిలిచారు. తమతోపాటు కలిసి చదువుకున్న చిన్ననాటి స్నేహితుని కూతురు వివాహానికి ఆర్థిక సాయం అందజేసి తమమిత్రుని పట్ల తమకున్న ఔదార్యాన్ని చాటుకున్నారు. గురువారం మండల పరిధిలోని ప్యాలకుర్తిలో జరిగిన పెళ్లి వేడుకలో భాగంగా వివాహ వేదికపై జరిగిన ఈ శుభ పరిణామం అందరికీ ఆదర్శంగా నిలిచింది. వివరాల్లోకెళితే... 1987-88లో కోడుమూరులోని జిల్లా పరిషత్ హై స్కూల్లో 10వ తరగతి వరకు కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు కొందరు తమ మిత్రుడు చిన్నరాముడు కుమార్తె వివాహానికి హాజరయ్యారు.వివాహ వేడుకల్లో మిత్రుడి యొక్క ఆర్థిక పరిస్థితులు తెలుసుకున్న వారు అక్కడికక్కడే ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ప్యాలకుర్తి గ్రామంలో జరిగిన పెళ్లి వేడుకలలో మిత్రుడు చిన్నరాముడుకు నగదు రూ.50వేలు అందించారు. పేదరికంలో వున్న తమ మిత్రుడు ఆర్థికంగా ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో చిన్ననాటి స్నేహితులందరూ చేయిచేయి కలిపి ఈ సందర్భంగా తమ ఔన్నత్యాన్ని చాటి చెప్పారు. ఈవిధంగా మిత్రుని కుమార్తె వివాహానికి సహాయం అందించిన 1987-88వ సంవత్సరం పూర్వ విద్యార్థులు పలువురికి ఆదర్శంగా నిలిచారు.

కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు మురళీధర్ గౌడ్, రత్నాకర్ రెడ్డి,జీతూరి రవి,డిఎల్ విజయనాథం, గాజుల కృష్ణమోహన్,నాగరాజు, ఓబులేసు,వార్త శ్రీనివాసులు, మారెప్ప, యోనాతన్, రామాంజనమ్మ, వెంకటేశ్వరమ్మ, యశోద తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతం చేయడమే లక్ష్యం

విశాలాంధ్ర -ఆదోని రూరల్ : తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసేందుకే నిత్యం ప్రజా కార్యక్రమాల్లో పాల్గొనడం జరుగుతుందని టిడిపి నియోజకవర్గ మాజీ ఇంచార్జి గుడిసె కృష్ణమ్మ అన్నారు. గురువారం మండలంలోని దొడ్డనకేరి గ్రామంలో శ్రీనల్లారెడ్డి,చింతలమునిల ఆరాధన మహోత్సవంతో పాటు రథోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొని, మాజీ సర్పంచ్ శివప్ప ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వ హించి ముక్కులు తీర్చుకున్నారు. ఇదే తరహాలో మండలం లోని చిన్న హరివాణం గ్రామంలో శ్రీ శ్రీ వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగలం పాదయాత్ర 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడారు. యువగాలం పాదయాత్ర ఊహించని రీతిలో స్పందన రావడంతో వైసీపీ నాయకుల్లో కార్యకర్తల్లో ఎన్నికలపై హారిజడి మొదలైందని చెప్పుకొచ్చారు. రాబోయే శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారం రావడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మురళి,రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షులు శ్రీరాములు,వడ్డేమాన్ గోపాల్, ఓంకార్,సాదిక్ వలి,భరత్, వీరేష్,వెంకటప్ప గౌడ్,లక్ష్మీ తదితరులున్నారు.

కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తాం

విశాలాంధ్ర- పెద్దకడబూరు : మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆనందు, ఉపాధ్యక్షులు లక్ష్మన్న అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ లోకేష్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆనందు, ఉపాధ్యక్షులు లక్ష్మన్న లను సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎంతో నమ్మకంతో తమను అధ్యక్షులు, ఉపాధ్యక్షులుగా ఎంపిక చేసినందుకు జిల్లా అధ్యక్షులు సుధాకర్ బాబుకు, నియోజకవర్గ ఇంచార్జీ బాబురావుకు సీనియర్ నాయకులు లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం ప్రజలకు సుస్థిరపాలన అందించడంలో ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు. రాష్ట్రంలో వైసీపీ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలపైన దాడులు, దౌర్జన్యాలు, భూకబ్జాలు పెరిగిపోయాయని, ప్రజలు ప్రశాంతంగా బతికే రోజులు కనుమరుగయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గుడిసె నర్సింహులు, ఐఎన్‌టీయుసి తాలూకా అధ్యక్షులు తిక్కన్న, మండల అధ్యక్షులు రంగస్వామి, నాయకులు మల్లేష్, నాగరాజు, గిడ్డయ్య, జోసఫ్, అంజనేయ్య, ఇమ్మానియేలు, చిరంజీవి, చాంద్ పీర్, మహబూబ్ బాషా, లాజర్ తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్ కాటేసింది

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : రాయలసీమ పశ్చిమ ప్రాంతం దాదాపు వర్షాధారణ పైనే ఆధారపడి ఉందని, ఈ ఏడాది ఎలినో కిరణాల ప్రభావంతో ఖరీఫ్ కాటేసిందని ఆర్సిసి రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని 104 బసాపురం గ్రామ పంట పొలాల్లో నాటు వేసిన మిరప సాగును ఆర్సిసి రాష్ట్ర నాయకుడు రాజన్న ఆధ్వర్యంలో పరిశీలన చేపట్టి రైతులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆర్సీసీ రాష్ట్ర నాయకులు శ్రీకాంత్ రెడ్డి,రాజన్న మాట్లాడుతూ ప్రతి ఏడాది ఆగస్టు మాసంలో అల్పపీడనాల ప్రభావంతో అత్యధిక వర్షపాతం నమోదయ్యేదని,ఈ ఏడాది ఎలినో కిరణాల ప్రభావంతో ఆగస్టు మాసంలో అత్యల్పంగా 35 డిగ్రీల వర్షపాతం నమోదు అయిందని చెప్పుకొచ్చారు. ఎలినో ప్రభావం పొంచి ఉందని గత ఏడాది తెలిసినప్పటికీ, రైతులకు ఎందుకు అధికారులు చెప్పలేదని,చెప్పి ఉండి ఉంటే రైతులు తీవ్రస్థాయిలో నష్టపోయేవారు కాదని మండిపడ్డారు. పత్తి,మిరప తదితర వర్షధార పంటలకు రూ,,60వేల ఒక వెకరానికి పెట్టుబడి పెట్టి నష్టపోయారని రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

ఘనంగా గౌరు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - కర్నూలులీగల్ : తెలుగు దేశం పార్టీ నంద్యాల జిల్లా మాజీ అధ్యక్షులు, నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి గౌరు వెంకటరెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం పాణ్యం,నందికొట్కూరు నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలు గౌరు అభిమానులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. స్థానిక మాధవి నగర్‌లోని నివాసంలో కేకుకట్ చేసి, పూలమొక్కలు, గజమాలలతో, శాలువాలతో గౌరు దంపతులని సత్కరించి, గౌరుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాణ్యం నియోజకవర్గ పరిశలకులు కదిరి మాజీ ఎమ్మెల్యే చాంద్ బాషా పాల్గొన్నారు. గౌరు వెంకట రెడ్డి గారి జన్మదిన వేడుక సందర్భంగా వారి నివాస ప్రాంగణం లో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపు ఏర్పాటు చేసి,దాదాపు 100 మంది రక్తదానం చేశారు.అంతేకాకుండా బి క్యాంపు లో అనాధ పిల్లలకు ఐటీడిపి వారి ఆధ్వర్యం లో గౌరు వెంకట రెడ్డి గారి పుట్టిన రోజు సందర్భంగా అనాధ పిల్లలకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్న గౌరు చరిత రెడ్డి టిడిపి మండల నాయకులు అర్బన్ నాయకులు, గ్రామ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు.